# ప్రధాన మంత్రికి జాతీయ పురస్కారం - "గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ నైజర్" ప్రదానం

17 నవంబర్ 2024

స్టేట్ హౌస్ లో జరిగిన ఒక కార్యక్రమంలో, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ నైజీరియా అధ్యక్షుడు శ్రీ బోలా అహ్మద్ టినుబు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రాజనీతిజ్ఞత మరియు భారతదేశం-నైజీరియా సంబంధాలను పెంపొందించడానికి చేసిన కృషికి గాను జాతీయ అవార్డు - "గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ నైజర్"ను ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి దార్శనిక నాయకత్వంలో, భారతదేశం ప్రపంచ శక్తి కేంద్రంగా నిలిచిందని, ఆయన పరివర్తనాత్మక పాలన అందరికీ ఐక్యత, శాంతి మరియు భాగస్వామ్య శ్రేయస్సును పెంపొందించిందని అవార్డు ప్రశంసాపత్రం పేర్కొంది.

2. ప్ర ధాన మంత్రి ఈ అవార్డును స్వీక రించిన సంద ర్భంగా భార త దేశ ప్ర జ ల కు, భార త దేశం, నైజీరియా ల మ ధ్య చిరకాలంగా ఉన్న చారిత్రక స్నేహానికి అంకితం చేశారు. ఈ గుర్తింపు ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని, గ్లోబల్ సౌత్ ఆకాంక్షల పట్ల వారి భాగస్వామ్య నిబద్ధతను నొక్కి చెబుతోందని ఆయన పేర్కొన్నారు.

3. 1969 తర్వాత ఈ పురస్కారం అందుకున్న తొలి విదేశీ నేత నరేంద్ర మోదీ.

అబుజా
నవంబర్ **17, 2024**